తలెత్తి చూచాను. చుట్టూరా గుట్టలు. వాటికి దూరంగా చాలామైళ్ల కవతల నీలంగా ఆరావళీ పర్వత సమూహం.......మాడుపగిలే మండుటెండ టోపీలోంచి బుర్ర కరిగించేస్తుంది. కాళ్లూ, పదములా, అరచేయీ చెమటలో నానిపోయాయి. బుద్ధి లేక, ఎండలో దిగాననిపించింది. మంచి జీతం, భవిష్యత్తు అని ఆలోచించానే కానీ, ఈ పాడుకొండల్లో కొండనా, గుట్టనా పడి దొరికిన రాయల్లా పేరుకుంటూ ఏడవాల్సొస్తుందని అనుకోలేదు. ఏదీ జియాలజీ అంటే అది ఎం. ఎస్. సీ.తో అయిపోక, ఈ "ప్రాస్పెక్టింగ్"తో పీకలకు వచ్చింది.

"వాటర్‌బాటిల్' చూచాను. ఫెల్ట్‌లోంచి లోపలికి వేడి ఎక్కింది. కళ్లు మూసుకుపోతున్నాయి. వేలిలో విచిన్న 'గైగర్—మ్యూల్లర్ కౌంటర్' టన్నుబరువు తోచింది.

అటూ ఇటూ చూచాను. చిన్నబండ కన్పించింది. ఊపిరి తీసుకుందామని కూలబడ్డాను. పంచీ పక్కన వుంచి, సుత్తి, చేతికి తొడుక్కున్న మేజోళ్ళు అవతల వుంచాను.

"రాజస్థాన్ ఎండలు నీకు తెలీవనుకుంటాను. వడదెబ్బకు నీలాంటి యువకులు చాలామంది పడిపోయారు. యురేనియం అటుంచి, ప్రాణాలకే ముప్పు" అన్న ఫీల్డ్ ఆఫీసర్ అద్వాని మాటలు జ్ఞాపకం వచ్చాయి.

జియులాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో ప్రాస్పెక్టింగ్ జియాలజిస్టుగా సెలక్టయి, రాజస్థాన్‌లోని కొండల్లో యురేనియంకు సంబంధించిన కొన్ని రేడియో ధార్మిక ఖనిజాలకోసం బయలుదేరాను నేను. తోడు వచ్చే సింగు ఆరోజు భటూరియాలో జబ్బు పడడంతో ఒంటిగా, బయలుదేరాల్సొచ్చింది. భరవయ్యేలోగా పని కానిచ్చి, మార్చికంతా రిపోర్టుపంపి, ఊరికిపోదామని ప్లానువేశాను. అది ఇలా అయింది. పాంటు వెనుక జేబీలోంచి ఉత్తరం తీసిచూచాను. సగం తడిసి పోయిందది. పంచభూతాల మధ్య నట్టెండలో మండుతూన్న నాకు ఉత్తరం చూడగానే రాజ్‌మహల్‌లో మజ్జిగ తాగినట్లు తోచింది.

"మీరు మార్చి మొదటివారంలో వస్తారని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నాను.. ..మార్చి అంతా మిమ్మల్ని చూస్తూ, ధైర్యంగా పరీక్షలు వ్రాస్తాను. అన్ని సబ్జెక్ట్సూ రివిజన్ చేశాను. మీరు ఎలా వున్నారు? మార్చిలో తప్పక రావాలి...... కాచుకునివుంటాను.............మీ—లత......"


ఉత్తరం జేబులో వుంచి, వేడిగా నిట్టూర్పొకటి గాల్లోకి వదిలాను......ఎక్కడయినా మంచి నీళ్ళ ఊటస్తాయేమోనని చూచాను......ఊహూ...... ఎంత చూచినా, ఎత్తుగా పొడు గుట్టలు......

దూరంగా ఒకచోట కొంచెం చెట్లు వున్నాయి. చూచాను. అదృష్టంవుంటే అక్కడే ఏదయినా గుంట వుండవచ్చు.

ఉత్సాహంగా అన్ని సామాన్లూ [illegible]కుని నడవసాగాను.

దాదాపు రెండుమైళ్ళు గుట్టా, బండలూ దాటాక ఒక గుట్ట అడ్డం వచ్చింది. దాదాపు ఒక అరమైలు వెడల్పు, ఒక వంద అడుగుల ఎత్తు వుంది......ఎక్కటం ప్రారంభించాను......బూట్ల లోపికి రాళ్ళుపడి నొప్పిపుట్టసాగాయి. పైకి చేరేసరికి,





కూలబడిపోయాను ... .కాని వెంటనే లేచి నిల్చున్నాను.........

ఆశ్చర్యం.........గుట్టకు దిగువగా ఒక ఇల్లు కన్పించింది.......చుట్టూతా పచ్చని చెట్లు......మధ్య ఒక నందనోద్యానంలాగ, నా కంటికి కామధేనువులాగా కన్పించింది..........కన్పించింది నిజమో, అబద్ధమో, కలో, మాయో అనుకుంటూ అటు పరుగెత్తాను.

పది నిముషాల్లో దిగువ చేరాను. కండ్లు చెమటతో తడిసిపోయాయి. నమ్మలేకపోయాను. చక్కటి ఇల్లు చుట్టూతా పూలచెట్లు......ఇంటికి పక్కనే.. .. బావి!....ఒక్క అంగలో బావి చేరాను....... కాని బకెట్ లేదు......చుట్టూ చూశాను..... ఎవరూ కన్పడలేదు ...... ఇంతలో విన్పించింది ......స్పష్టమైన హిందీలో ఒక గొంతుక.

“మంచినీళ్ళు లోపల వున్నాయి. దయచేసి లోనికిరండి” అనడం విని మంత్రముగ్ధుడిలాగ తలుపు తీసుకుని లోపలకు పోయాను....

“కూర్చోండి......ఫర్వాలేదు......”

కూర్చున్నాను......గ్లాసుతో. అమృతప్రాయమయిన నీళ్ళు కన్పించాయి. ఒక్క గుటకలో తాగేశాను.

“మరికొన్ని కావాలా?” తలుపాను. అది ఖాళీ చేసి, తలెత్తి చూచాను....

అతను దాదాపు యాభై, అరవయి ఏళ్ళవాడు. పొడుగాటి ఆకారం ......... దృఢమయిన విశాలమయినవక్షం, వృద్ధాప్యంలో కూడ దిగజారని ముఖవర్చస్సు......ఒక నెరిసిన తల తప్ప, అతన్ని చూడగానే ఏదో గొప్పదనం తోచింది........“నమస్తే” అన్నాను......అతను తలవంచాడు. ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు.....

“మీరు........” తడబడుతూ అడిగాను.

“నాపేరు ఉదయశంకర్‌సింగ్......ప్రతాపసింగ్ పేరు వినివుంటారు—ఉదయపూర్‌లో మా కోట వుంది......అతను నా తమ్ముడు.”

“ఓ! నాపేరు మూర్తి. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా.....”ఇక నా పవన కూడా కానిచ్చాను.

కాస్సేపు ఇద్దరం మాట్లాడలేదు....నేను ఇక పోదాం అనుకుంటూండగా అతనే లేచాడు.

“క్షమించండి......ఒక్క క్షణం......ఇప్పుడే వస్తాను” అని లోనికిపోయాడు

చుట్టూతా కలయచూచాను ఒక గోడకి ఒక పాతకాలంనాటి డాలూ, కత్తి వున్నాయి. మరో గోడకి బసోలి స్కూల్ ఆఫ్ ఆర్ట్ చిత్రం—వేట కాబోలు—ఉంది.....మరోవైపు ఒక చక్కని యువతి ఫోటోవుంది. రాజవంశంలోని స్త్రీఅయి వుండాలనుకున్నాను. అతను వచ్చాడు


“ఆమె నా భార్య....రాధారాణి—రాధ అంటాను నేను......”


“మరి ఎవరూ ఇక్కడ కన్పించలేదు...” అన్నాడు.

“ఆమె దగ్గరవున్న పల్లెకుపోయింది సాయంత్రం వచ్చేస్తుంది. చీకటిపడకుండా వచ్చేయమని చెప్పాను....ఇక్కడ పులులూ, రాత్రిళ్ళు పాములూ చాలా ఎక్కువ.......” అన్నాడతను.

“మరి మీ రొక్కరూ ఈ అడవి మధ్యలో ....”

చాలా విచిత్రంగా నవ్వాడతను....కొండలో అర్ధరాత్రి పెద్దపులి అరిచినట్లు.....మేఘం ఉరిమినట్లు......



తెల్లని దంతములు
ఆరోగ్యకరమైన చిగుళ్లు
శుభ్రమైన నోటి వాసన

Remy
TOOTH PASTE
(WITH AZULENE)




రెమి టూత్ పేస్టు

రెమి టూత్ పేస్ట్ వాడుటకు నేడే మొదలు పెట్టండి. దాని దట్టమైన నురుగులు, మీ దంతములను బాగా శుభ్రపరచును. దాని కున్ని తమైన సువాసన, వాడిన తరువాత చాలసేపు నోటినంటి పెట్టుకొని వుండును. టం డ్లపొడిగాకూడా విక్రయింపబడుచున్నది.

రెమి ప్రొడక్ట్సు, ఇండియాలో తయారు

| మలయాలో లభించు ప్రదేశము : | సిలోనులో లభించు ప్రదేశము : |
|---|---|
| మెసర్సు మీనా ట్రేడింగ్ కంపెనీ, | ఎ. వి. ఆర్. ఎ. లిమిటెడ్, |
| 50-ఎ, మార్కెట్ రోడ్, సింగపూరు-1. | కొలంబో. |

రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోను 41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.


# వెన్నెల

"మేము రాజపుత్రులం. పిరికితనం మా వంశాల వేపు రాదు. అయినా ఒంటరిగా అంటే ఏమిటి? ఉదయపూర్‌లో కోటలోవున్న మీ గదిలో మీరు వంటరిగానే కదా ఉండేది! నాకు ప్రపంచానికి దూరంగా వుండడంతో సుఖం కన్పించింది. కొండల మధ్య ఈ ఇల్లు అయిదు లక్షల రూపాయలుపోసి కట్టించాను. ఈ పూలతోట నేను స్వయంగా పెంచినది.

ఇక సంభాషణ పెరిగితే పోవడానికి బుద్ధిపుట్టదని కనుక్కున్నాను.

"మరి నేను సెలవు తీసుకుంటాను" అన్నాను.

"అదేమిటి? వెళ్ళిపోతారా! వీల్లేదు. కూర్చోండి. రాధ రావాలి......వెళ్ళాలి.....అన్నట్టు మరిచాను! ఈవేళ ఆమె పుట్టినరోజు. .. ..సాయంత్రం విందు! అంటే నేనూ, రాధా, చుట్టు పక్కల కొందరూ వస్తారు......అందుకే 'పల్లె'కు పోయిందామె...... మీరు ఇంతదాకా వుండి, ఆమె రాకుండానే వెళ్ళిపోతే రాధ ఏమంటుంది........?"

"కాని నాకు పనుంది........" నసిగాను.

"చూడండి. మా ఇంటికి అతిథిగా వచ్చారు మీరు. ఈరోజు రాధకు పుట్టినరోజు.......ఆమెకు చాలా ఇష్టమయిన ఎర్రరోజాలు కుట్టిన మాల తయారు చేయాలి నేను ..... .రాత్రి పున్నమి వెన్నెల్లో, మేము ఆరుబయట భోంచేస్తాం ప్రతిసారీ. మా ఆనందంలో మిమ్మల్ని పాలుపంచుకొని, మాకు' మరింత ఆనందం కలుగజేయుమంటున్నాను.....'. అతని వాగ్ధాటికీ, గంభీర స్వరానికీ లొంగాను.

"ముందు మీరు ఆ సరంజామా అవతలపెట్టండి' అవన్నీ వేరుగా వుంచాను....

"తర్వాత స్నానం చేయండి. వేరే దుస్తులు వేసుకున్న తర్వాత మాట్లాడుకుందాం .....రండి.... ." స్నానంచేసి అతనిచ్చిన బట్టలు వేసుకున్నాను. ఎన్ని సంవత్సరాలో పెట్టెల్లో వున్నట్టు తోచాయి అవి........

"అన్నట్టు మీ విందు కెవరెవరు వస్తారో నేను........"

"మారలా భావించవద్దు......మా పార్టీకి నేను, రాధా మాత్రం వస్తాము....అంతే....అందుకోసం ఏదో తేవటానికి రాధ పల్లెకుపోయింది....."

"కాని దగ్గిర పల్లె లేవి లేవే......"

"పదిమైళ్ళలో "దుర్గ"వుంది. అదే ఇక్కడికి దగ్గిర పల్లె. అక్కడ్నించి మిఠాయిలూ అన్నీ తెస్తుంది రాధ ప్రతిసారీ..... .ఈసారి అందుకే పోయింది."

"కాని మీరు పోతే బాగుండేదేమో......" అన్నాను.

"నిజమే. కాని నాకు వాటివిగూర్చి తెలీదు. అయినా నేను పోతే పూ లెవరు చూస్తారు.......? సాయంత్రం విందుకు ఏర్పాటంతా నేనే చేయాలి కదా?" అన్నాడు."

చాలా అలిసిపోయి ఆవలించాను పెద్దగా......

"మీరు చాలా అలిసిపోయినట్టున్నారు.....ప్రక్క గదిలో పడుకోండి......నేను రాధ రాగానే లేపుతాను" మాట్లాడకుండా పోయి పడుకున్నాను. పడక తగలకముందే నిద్ర పట్టేసింది.

అలా ఎంతసేపు నిద్రపోయానో తెలీదు.

గుబుక్కున లేచి కూర్చున్నాను......దాదాపు ఆరయినా చీకటి పడలేదు పూర్తిగా—హాల్లోకి వచ్చాను. ..... అతను కన్పించలేదు..... కాని హాలుమధ్య టేబిలు మీద అతి రమ్యంగా తయారు చేసిన ఎర్ర గులాబీల దండ కన్పించింది......

తాను కోరిన వ్యక్తికి హృదయం అంతావిప్పి ఇచ్చే కానుక అది అర్థం చేసుకున్నాను. 'అతని'ని నాలో నేనే మెచ్చుకుని బయటికి నడిచాను.

తోట బయటగా గేటువద్ద నిలబడి అతను ఎటో చూస్తున్నాడు తదేకంగా....ఒకటి—రెండు—మూడు నిముషాల—అచేతనంగా, అటేపే చూచా డతను......ప్రక్కనే చేరాను.....నేను వచ్చినట్లే అతన గమనించలేదు.....దగ్గాను.....గుబుక్కున కదిలి నన్ను చూచాడు............

"రాధను చీకటిపడకుండా రమ్మన్నాను. అర యింది కాబోలు. మరి పది నిముషాల్లో చంద్రుడు పైకొస్తాడు......వెన్నెల వస్తుంది........"

అతను అన్నట్లే ఎర్రటి మేఘాలు ఒకటొకటిగా నలుపు పూసుకున్నాయి. సూర్యుడు పశ్చిమాద్రి క్రుంగకమునుపే చంద్రుడు ఎర్రగా కన్పించాడు కొండలమీద. .........

"చూడండి.......ఎలా ఎర్రగా వున్నాడో......మరి కాస్సేపట్లో తెల్లగా అయిపోతాడు....పాల నురుగులాగా వెన్నెల చిలకరిస్తాడు ఇక్కడ......" కాదంబరి జ్ఞప్తికి వచ్చింది. వెన్నెల చూస్తే....పసిపాప హృదయంలాగా, కవి ఊహలాగా, కొంగ రెక్కలాగా, తెల్లనిది ..........

"కూచోండి......మీకు నా కథ చెబుతాను ఈలోగా రాధ వచ్చేస్తుంది.......విందు మొదలెడుతాం" చెట్లమధ్య కూర్చున్నాం రాతిమీద.....

"ఉదయపూర్‌లో మాకు లెక్కలేదంత ఆస్తి వుండేది. మాకు దుర్లభమయిన వస్తువులేదు ప్రపంచంలో. నేనూ, ప్రతాపూ ఇద్దరం ఢిల్లీలో గడిపే వాళ్ళం ఎక్కువగా. చదువులంతా అక్కడే చదివాము. ప్రతాప్ అన్నిట్లో ముందే....ముఖ్యం ఆటల్లో. వాడు జమునలో మునగనిరోజులేదు. వాడికోసం సెలవుల్లో మాకోటలో ఈదుకోటానికి పెద్దగుంట తవ్వించారు మా నాన్న. గిర్ అడవుల్లో వాడు చంపిన సింహాలు ఎన్నో మా ఇంట్లో ముంగిట్లో వుండేవి. ఇక పులులూ, పెద్ద పులులూ లెక్కలేవు.

ప్రతాపుకు పెళ్ళయిపోయి కోటలో వున్నప్పుడు మొదటిసారి నేను ఇక్కడికి వచ్చాను. ఈ గంభీర ప్రకృతి, గాలీ, దూరంగా పర్వతాలూ, పైన నీలాకాశం ఇవన్నీ చూచాను. మొదటిసారి మనసు తేలికయింది నాకు. నగరాల్లో తొక్కిడి, ధూళి, కంపు అంటే నాకు వెగటు. అలాగే ప్రతాపుతో ఇక్కడే వుండిపోవాలనుందని అన్నాను. "నీకేమయినా పిచ్చా?" అన్నాడు వాడు. వాడికీ, క్షత్రియ ప్రకృతికీ లంకె ఈనాటిదికాదని నాకు తెలుసు కాబట్టి మాట్లాడకుండా వూరుకున్నాను."

"నా ఇరవైనాలుగోఏట నాకు వివాహం జరిగింది. ఒక జమీందారుగారి జ్యేష్ఠపుత్రికతో. ఆమే రాధ.........ఫోటో చూచారుగా..........తలూపాను.

అతను తన స్మృతిపథంలోంచి ఒక్కొక్క సంఘటనా పైలోనివి కాగితాలుతీసినట్లు చెప్పడం, ప్రతి మాటా తన హృదయాన్ని విశదపరచబోవటం చాలా




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదీన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీల గాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.






## ఆహార లోటువల్ల మీరు నీరసించిపోతున్నారా?

## ఆల్బో-సాంగ్ సేవించండి

దివ్యమైనది మరియు సామాన్య పోషక ఆహారమును పొదుపుగాను వైజ్ఞానికంగాను బలపరచును.

టీ, కాఫీ, పాలు, గంజి, పళ్ళ రసం మొదలైనవాటితో కలిపితే ప్రీతైన రుచిగలది. ఆల్బో-సాంగ్, శిశువులకు, ఎదిగే పిల్లలకు, చంటి బిడ్డ తల్లులకు, మెదడునుపయోగించే పనివారికి, వృద్ధులకు, బలహీనతకు, రక్తహీనతకు మరియు రోగ విముక్తి కోలుకుంటున్న వారికి, దివ్యమైనబలవర్ధక ఆహారము.




హోదర్ గాను, బిళ్ళలుగాను దొరుకు చున్నది.

జె. అండ్ జె. డిషేన్
హైదరాబాద్

విచిత్రంగా తోచింది. చాలా సెంటిమెంటల్ ఫెలో అనుకున్నాను. అతను మళ్ళీ సాగించాడు.

"ఆరోజుల్లో మాకు సవాలక్ష ఆచారాలుండేవి. ఆమె పగలంతా అంతఃపురంలాంటి ఇంట్లో . . నేను పుస్తకాల మధ్యా, ఆలోచనల మధ్యా మరో భాగంలో. మనసూ, మనసూ విప్పి మాట్లాడుకోడం వెన్నెట్లో, నక్షత్రాల కాంతిలో మాత్రమే వీలయేది....మా మధ్య ఒక తీయని అనుభూతి ప్రవహించేది...... పెండ్లయిన తర్వాత నాకు ఉదయపూర్ వాతావరణం మరీ నచ్చలేదు. ప్రతాపును ప్రతిమాలి ఒప్పించి, అయిదు లక్షల రూపాయల ఖర్చుతో ఇక్కడ ఈ కుటీరం నిర్మించాను....ఇందులో ఏ ఒక్క వస్తువు కూడా కృత్రిమంలేదు. ఒక్క లైట్లు తప్ప......ఈ తోటా, బావీ అంతా నేనే ఎన్నుకున్నాను. రోజాలన్నీ నేనే నాటాను—పెంచాను" అతను తోట వైపు చూశాడు. చల్లని మందహాసం అతనిముఖం మీద వెలిగింది......"

"మా కాపురం ఇక్కడ చాలా హాయిగా జరిగింది. వారం వారం మాకు కావలసిన సామాన్లు వచ్చేవి ఒక నౌకరుండేవాడు . .. రాధ నౌకరు — రాంభోడ్. అంతే ప్రపంచంతో మరే సంబంధమూలేదు. కొంత కాలం గడిపాం......"

"కొన్ని రోజులకు ప్రతాపును చూద్దామని ఉదయపూర్‌కు పోయాము రాంభోడ్ని ఇక్కడే వుంచాము."

"ఉదయపూర్‌లో నాకు ఒక్కక్షణం నిద్రపట్టలేదు ఆ సందడి, త్రొక్కిడి నాకు తలనొప్పి పుట్టించాయి. నాలుగురోజులు బాగానే గడిచాయి. ప్రతాప్ మా కోటంతా చాలా నవీనంగా మార్చి కట్టించాడు. తోట, స్విమ్మింగ్‌పూల్ వచ్చాయి క్రొత్తగా. ప్రతి సాయంత్రం అందులో అతని స్నేహితులు వచ్చి పేకాటాడేవారు.......డ్రింక్సులు.... రాత్రి పదిదాకా ఇలాగే సాగిపోయేది.

ఒకరోజు బనారస్‌నుంచి ఒక గాయక్—సంగీత విద్వాంసుడు—వచ్చాడు. ఆరోజు పార్టీకి నేనూ, రాధా ఆహ్వానితులం......ప్రధాన అతిథులం. నాకు సంగీతం బాగున్నా, ఆ క్రిక్కిరిసిన రూంలో ఏమీ ఆనందించలేకపోయాము. . .అక్కడికి వచ్చిన వారందరికీ మేము పరిచయమయ్యాం. అందరూ నా ఎదుటే రాధను బాహాటంగా చాలా అందంగా వుందని మెచ్చుకున్నారు......

"తర్వాత కొన్ని రోజులుండి, మళ్ళీ మా కుటీరానికి బయలుదేరాము......రాధ మరికొన్ని రోజులుందామని ఒత్తిడి చేసింది. నేను ఒప్పుకోలేదు. ఆమెకు ఆ బాహ్యాడంబరాలూ, పొగడ్తలూ బాగా నచ్చాయి......"

అతను మళ్ళీ మరోసారి దూరంగా చూశాడు.

"ఇక్కడికి చేరుకున్నాక ఎంత భేదమో కన్పించింది. .ఈ వాతావరణం, నైర్మల్యం అక్కడెలా దొరుకుతాయి?"

"ప్రతి పుట్టినరోజునా రాధ ఈ దగ్గరవున్న పల్లెకుపోయి, మాకు కావాల్సిన మిఠాయిలూ, అవీ తెచ్చేది. సాయంత్రం ఆరుగంటలకంతా ఆమే, సామాన్లతో రాంభోడ్ కన్పించేవారు. ఆ రాత్రి ఇద్దరం ఏకాంతంగా వెన్నెల్లో కూర్చుని భోంచేసేవాళ్ళం. తర్వాత ఎంతోసేపు కబుర్లు చెప్పుకుంటూ గడిపేవాళ్ళం......"

# వెన్నెల

"ఈ పర్యాయం కూడా ఆమె వెళ్ళింది రాంభోడ్ రాధా ఈపాటికి వచ్చేస్తూ వుంటారు......"

అతను మరీ కొండవేపు చూశాడు. దూరంగా కొండలపైన కొంచెమాత్రం వెలుతురు కన్పించింది. చుట్టూతా చీకటి ఆవరించి, మబ్బుల్లోంచి చంద్రుడు కన్పించాడు......

"పదండి లోపలికి పోదాం......చీకటి పడింది" అన్నాడతను. ఇద్దరం లోపలికిపోయాం. నిశ్శబ్దంగా..... ఆరాత్రి ఇద్దరం ఆరుబయట కూచిని భోంచేశాం. భోజన సమయమంతా అతను మాటాడలేదు క్షణ క్షణానికీ కొండంవేపు చూచేవాడు."

"రాత్రిళ్ళు కష్టమేమో రావటం" అన్నాను ఒకసారి.......

"అవును. బహుశా బయల్దేరడం ఆలస్యమయివుంటుంది. ప్రొద్దుటికి వచ్చేస్తారు........ అరే! నాకు తోచనేలేదు!" అన్నా డతను.

---

**"నీకేం చెబుతావ్! కొత్త కారు కొనాలంటే డబ్బు ఎక్కడి నుంచి వస్తుందనుకున్నావ్" భర్త భార్యను మందలించాడు.**

**"బాగానే ఉంది మీ వరస! రెండు సమస్యలూ ఒక్కసారే ఆలోచిస్తే ఎట్లా" ఆమె వెంటనే అందుకుంది.**

ఎస్. శ్రీరామచంద్రమూర్తి (పాలకొల్లు)

---

రాత్రి పదిగంటలదాకా సోఫాలోనే కూర్చున్నాడతను... ..అక్కడే తలగడ పెట్టుకుని పడుకున్నాడు. నేను గదిలోకిపోయాను పడుకునేందుకు.

ప్రొద్దునే నేను లేచేసరికి అతను ఎదురుగా తయారయ్యాడు.

"బాగా నిద్రపట్టిందా?" అని ప్రశ్నించాడు. ఆవలించి, తలూపాను.

"ముఖం కడుక్కోండి.. ..." అని వెళ్ళిపోయాడు. ముఖ ప్రక్షాళనం వగైరాలు కానించి నా సామాన్లన్నీ తీసుకున్నాను.

అతను వాకిటదాకా వచ్చాడు.... కొండలవేపు చూసి, "మీకు ఎదురవుతారు వాళ్ళు" అన్నాడు.

"ఆవిడకు నమస్కారాలు అందజేయండి" అన్నాను.

"రాధ నన్ను క్షమించదు! మా కసలు అతిథులెవరూరారు. మీరువచ్చి, గృహిణిచేతి అన్నంతినకుండా పోతున్నారు......ఊహు! ఏం బాగులేదు!" తలూపాడు అతను. నిరాశగా......

"మీరు ఈరోజు వుండిపోకూడదా?" అన్నాడు.

వుందామనిపించింది. ఆమెను చూచిపోదామని వున్నా ఇంక ఆలస్యంచేస్తే ఇరవయ్యోతేదీకి పని పూర్తి కాదని తెలుసు.

"క్షమించండి .. ..చాలా పనివుంది. మరోసారి తప్పక వస్తానులెండి" అన్నాను సెలవు తీసుకుంటూ.

"ఆ, మీరు వివాహితులా?"

"ఈ ఎండాకాలంలో వివాహమాడబోతున్నాను" అతని ముఖంలో వెయ్యి దీపాలు వెలిగాయి.

"శుభం......నమస్తే"

"నమస్తే!" వెనక్కి తిరక్కుండా నడిచాను. గుట్టఎక్కి, చూచాను వెనక్కి.....అతను అక్కడే నిలబడి, ఆ పల్లెవేపు చూస్తూ వున్నాడు. చేయి ఊపాను......... అతను చూడలేదు

ఠాకూరియా చేరేసరికి సింగు ఎదురువచ్చాడు. నన్ను చూసి నిట్టూర్పు వదిలాడు

"భలేవాడివి భాయీ, చంపేశావ్! ఈ గంట ఆగి నేనూ, సర్పాంచి ఊళ్లో వాళ్ళతో కలిసి నీకోసం బయలుదేరుదామనుకుంటూవున్నాం" అన్నాడు.

"మరేంలేదు. అనుకోకుండా అతిథి నయాను"

"ఈ అడవుల్లో ఎవరోయ్ నీకు అతిథ్యం ఇచ్చింది?"

చెప్పాను కథంతా. .సర్పాంచి శ్రద్ధగా విన సాగాడు. "పాపం, ఆమె ఎంత నొచ్చుకుంటుందో? అతనింకా కాచుకునే వున్నాడు ... ఆమె ఈపాటి వచ్చేవుంటుంది." సర్పాంచ్ నవ్వాడు....... ఏమి టన్నాను అర్థం కాక.

"అతనంతే..... ఆ ఒంటరితనం రాళ్ళూ, బండల మధ్య జీవితం భరించలేక. ఆమె ముప్పయియేళ్ళ ముందే రాంభోడ్‌తో పారిపోయింది ... ఆమె తిరిగి వస్తుందనే అతని భ్రమ... ...." అన్నా డతను.

నాకు ఆశ్చర్యం వేసింది. అయితే అదంతా అతని పిచ్చివాలకమా.....

"మరి రాత్రంతా కాచుకుని కూర్చున్నాడే ..." అన్నాను

"చాలామంది అలాగే చెప్పారు. ...ప్రతిరోజూ అలాగే దూరంగా కొండలవేపు చూస్తూ కూర్చుంటాడు.... మళ్ళీ ప్రొద్దునే నిరీక్షణ ప్రారంభం. ... ప్రతాప్‌సింగు ఎంతగా పిలిచినా, ఉదయపూర్‌కు పోడు .. . అతను వారం వారం సామాన్లు పంపుతూ వుంటాడు.... ..దురదృష్టవంతుడు......" అన్నాడు అతను

నాకు నవ్వు వచ్చింది. అతనా దురదృష్టవంతుడు?

"ఆమె బొంబాయిలో ఒక్క వెలుగు వెలిగి, క్షయతో చనిపోయింది కాని అతను మాత్రం ఇంకా వస్తుందనే కాచుకు కూర్చున్నాడు....."

"ఏమిటి? ఆమె చనిపోయిందా!" అన్నాను.

"అవును.... చాలా ఏళ్ళయింది. .." అన్నాడు సర్పాంచ్.

చాలా విచిత్రంగా తోచింది—కాని ఆ వ్యక్తిని తలుచుకున్నప్పుడు ఎంతో సహజంగా తోచింది. అవును .. అతని కలల్లో, ఊహల్లో ఆమె బ్రతికే వుంది .....ప్రతి వెన్నెలరాత్రితోబాటు, చుక్కల వెలుగుతోబాటు ఆమె ప్రత్యక్షమవుతూనే వుంటుంది అతని హృదయంలో. ★